## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181,
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


## నీటి సరఫరా అంతరయం...

జమ్మికుంట, జూన్ 21( మన వార్త ప్రతినిధి)
మిషన్ భగీరథ ప్రధాన పైపు లైన్ మరమ్మత్తులు పనులు కరణంగా తేదీ 22.06 2024 ఉదయం 02:00 గంటల నుండి సాయంత్రం 08:00 పీఎం వరకు నీటి సరఫరా అంతరయం కలుగునని హుజురాబాద్ మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా హుజూరాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాలలో నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా హుజూరాబాద్ మండలం,జమ్మికుంట మండలం ఇల్లందకుంట మండలం, కమలాపూర్ మండలం,ఎలకతుర్తి మండలలో నీటి సరఫరా నిలిపివేయబడును కావున ఆయా మండలాల ప్రజలు సహకరించాలాని ఆయన కోరారు.


హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శనివారం 22 జూన్ 2024 | పేజీలు : 4 వేల : రూ.2


# పంట రుణాల మాఫీకి కేబినెట్ ఆమోదం



- రుణమాఫీకి రూ.30 వేల కోట్లు, రైతు భరోసాకు రూ.7 వేల కోట్లు అవసరమని అంచనా
- 2023 డిసెంబర్ 9కి ముందు తీసుకున్న రుణాలకు వర్తించేలా ప్రణాళికలు
- ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులకు మాత్రమే రైతు భరోసా

**మన వార్త** : రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు గుడ్ న్యూస్ చెప్పేందుకు సిద్ధమైంది. ఆగస్టు 15లోగా రూ.2లక్షల వరకు పంటరుణాలు మాఫీ చేస్తామని ఇప్పటికే ప్రకటించిన ప్రభుత్వం.. ఆ దిశగా సమాయత్తమవుతోంది.తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పంట రుణాల మాఫీకి కేబినెట్ ఆమోదముద్రవేసింది.. 2023 డిసెంబర్ 9కి ముందు తీసుకున్న రుణాలకు వర్తించేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలుస్తోంది.. విధివిధానాలపై మంత్రివర్గం కసరత్తు చేస్తోంది.. రుణమాఫీకి రూ.30 వేల కోట్లు, రైతు భరోసాకు రూ.7 వేల కోట్లు అవసరమని అంచనా వేసినట్లు సమాచారం. కాగా శుక్రవారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం నిర్వహించారు. రైతు భరోసా, రుణమాఫీపై ప్రధానంగా చర్చించారు. ఆగస్టు 15లోగా రైతు పంట రుణాల మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ప్రధానంగా ఇదే అంశంపై చర్చించారు. నిధుల సేకరణ ఎలా చేయాలనే మంత్రివర్గంలో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. విడతల వారీగా రుణమాఫీ చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం.ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. దీనికి కిసాన్ సమ్మాన్ నిధి మార్గదర్శకాలనే పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం సచివాలయంలో కేబినెట్ భేటీ కొనసాగుతోంది.

## సింగరేణి విషయంలో రాజకీయం చేయొద్దు

- సింగరేణికి కేంద్రం ప్రాధాన్యం ఇస్తోంది
- కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ **మన వార్త** : కోల్ ఇండియా లిమిటెడ్‌కు ఇచ్చిన ప్రాధ్యనతనే సింగరేణికి కేంద్రం ఇస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణి కేంద్రం ఆదుకొనే విధంగా ప్రణాళికలు చేస్తామని తెలిపారు. రెండు మైన్లు కేంద్రం దృష్టిలో ఉన్నాయని.. ఒడిస్సా నైనీ ప్రాజెక్టుపై త్వరలో నిర్ణయం ఉంటుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఒకే పాలసీ కేంద్రం అమలు చేస్తోందని అన్నారు. సింగరేణిలో కొన్ని సమస్యలు ఉన్నాయి..వాటిని అధిగమిస్తామని వివరించారు. సింగరేణి విషయంలో పార్టీలు రాజకీయం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. రెండు మూడు రోజుల్లో సింగరేణిపై మరింత స్పష్టత ఇస్తామని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు పొంతన లేకుండా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా ఉన్న పాలసీనే తెలంగాణలో అమలు అయ్యే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఆక్షన్ అనేది ఓపెన్ సింగరేణి మాత్రమే కాదు ఎవరైనా బిడ్డింగ్‌లో పాల్గొనవచ్చని కిషన్‌రెడ్డి తెలిపారు.

# సీఎంగానే సభలో అడుగు పెట్టిన చంద్రబాబు

- **ఉపముఖ్యమంత్రి హోదాలో తొలిసారి సభకు పవన్ కల్యాణ్ ...**
- **కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో కొలువు తీరిన శాసనసభ...**
- **ప్రమాణం చేసి వెంటనే బయటకు వెల్లిపోయిన జగన్ ...**



అమరావతి **మన వార్త** : ఏపీ శాసనసభలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో సభ కొలువు తీరింది. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, తరువాత డిప్యూటీ సీఎం పవన్ ప్రమాణం చేసారు. ఆ తరువాత మంత్రులకు అవకాశం దక్కింది. వారి తరువాత జగన్ కు అవకాశం ఇచ్చారు. జగన్ తన ప్రమాణం చేసి వెంటనే బయటకు వెల్లిపోయారు. సభలోకి వచ్చిన సమయంలో ఎదురుగా ఉన్న సీఎం చంద్రబాబును చూసి జగన్ స్పందించారు. ఏపీ అసెంబ్లీలో ఏపీ శాసనసభా సమావేశాలు ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి అయిన తరువాతనే సభలోకి వస్తానని నాడు చంద్రబాబు శపథం చేసారు. తిరిగి ఈ రోజున సీఎంగానే సభలో అడుగు పెట్టారు. ఉపముఖ్యమంత్రి హోదాలో పవన్ కల్యాణ్ తొలి సారి ఎమ్మెల్యేగా సభలో ప్రవేశించారు. ప్రమాణం చేసేందుకు వస్తున్న సమయంలో అందరికీ దండం పెడుతూ ఎమ్మెల్యేలు వెళ్లారు. ఇదే సమయంలో సీఎం చంద్రబాబుకు కూడా జగన్ నమస్కరించడంతో ఆయన ప్రతి నమస్కారం చేశారు. ప్రమాణం చేసే సమయంలో తొలుత వైఎస్ జగన్మోహన్ అనే నేను అని పలికి ఆ తరువాత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనే నేను అని సవరించుకున్నారు.అసెంబ్లీలో ప్రమాణం చేసి సభలో కూర్చోకుండా ఎమ్మెల్యే జగన్ వెళ్లిపోయారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఈ పండు అమృతంతో సమానం..!



**మన వార్త** ఆప్రికాట్ తినడానికి చాలా రుచిగా ఉంటుంది. ముఖ్యంగా ఎండిన ఆప్రికాట్ రుచి చాలా బాగుంటుంది. ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన పండు,డ్రై ఫ్రూట్. డ్రై ఆప్రికాట్లు మిమ్మల్ని ఆరోగ్యవంతంగా చేయడంలో, అనేక వ్యాధులను దూరం చేయడంలో సహాయపడతాయి. దీంతో శరీరానికి సమృద్ధిగా పోషకాలు అందుతాయి. ఆప్రికాట్‌లో ప్రోటీన్, కార్బోహైడ్రేట్, ఫైబర్, కాల్షియం, ఐరన్, విటమిన్ ఎ మరియు విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. కెరోటినాయిడ్స్ వంటి ఫైటోకెమికల్స్ ఎండిన ఆప్రికాట్‌లలో కూడా కనిపిస్తాయి. ఈ పోషకాలన్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఆప్రికాట్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది పేగు కదలికల్ని మెరుగుపర్చడం ద్వారా మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఇది కంటిచూపును మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. ఫ్రీరాడికల్స్ వల్ల జరిగే నష్టం నుంచి కాపాడుతుంది. ఆప్రికాట్‌లోని ఫైబర్ రక్తంలో కొలెస్ట్రాల్ కరిగించడంలో సహాయపడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గాలనుకునే వారు కూడా ఆప్రికాట్ తినొచ్చు.ఎముకల బలానికి అవసరమయ్యే కాల్షియం, ఐరన్, రాగి, మాంగనీస్, ఫాస్ఫరస్ వంటి ఆవశ్యక మూలాలు ఆప్రికాట్లలో పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఆప్రికాట్లలో రోగనిరోధక శక్తిని పెంపొందించే అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి ఇమ్యూనిటీ పవర్ పెంచి అనేక అనారోగ్య సమస్యల నుంచి బయటపడేస్తాయి. ఆప్రికాట్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి దోహదపడుతుంది. తద్వారా రక్తహీనతకు చెక్ పెట్టవచ్చు. ఆప్రికాట్లలో శరీరానికి వేడి నుంచి ఉపశమనం అందించే లక్షణాలు ఉన్నాయి. అలాగే ఇందులోని యాంటీఇంఫ్లమేటరీ లక్షణాలు వాపు, నొప్పి వంటి వాటిని తగ్గిస్తాయి. ఆప్రికాట్లలో విటమిన్ సి, విటమిన్ ఎతో పాటు ఫైటో న్యూట్రియెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా చేయడంలో సహాయపడతాయి. క్యాన్సర్ నివారిణిగా సహాయపడే కెరోటినాయిడ్స్, యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు ఆప్రికాట్లలో అధికంగా ఉన్నాయి. క్రమం తప్పకుండా ఆప్రికాట్లు తినడం ద్వారా

# బలమైన ప్రతిపక్షం తప్పనిసరి

- ప్రజాస్వామ్యానికి పాలకపక్షం, ప్రతిపక్షం రెండూ రెండు కండ్లులాంటివి
- ప్రతిపక్షం ధీటుగా ఉంటేనే పాలకపక్షం సక్రమంగా పని చేస్తుంది
- ప్రజానీకం ఈ మార్పును అర్థం చేసుకోగలుగుతున్నది



డెస్క్ మన వార్త : బలమైన ప్రతిపక్షం తప్పనిసరి ప్రజాస్వామ్యానికి పాలకపక్షం– ప్రతిపక్షం రెండూ రెండు కండ్లులాంటివి. కండ్లు సమంగా ఉంటేనే చూపు సరిగా ఉంటుంది. ప్రతిపక్షం ధీటుగా ఉంటేనే పాలకపక్షం సక్రమంగా వ్యవహరించగలు గుతుంది. కాబట్టి ప్రజాస్వామ్యం సజీవ ఆరోగ్య మనుగడకు బలమైన ప్రతిపక్షం తప్పనిసరి. స్వాతంత్ర్యోద్యమ కాలం నుండి కమ్యూనిస్టులు ఈ పనిచేసారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ ప్రభుత్వానికి కమ్యూనిస్టులు అలా చెక్ పెట్టారు. ప్రజల్ని క్రూరంగా పీడించిన దొరలూ దేశ్‌ముఖ్‌లే తిరిగి కాంగ్రెస్ నేతలుగా చెలామణిగావడం అందరూ ఎరిగిందే.ఈ నేపథ్యంలో ప్రపంచంలో తొట్టతొలిసారిగా ఎన్నికల ద్వారా ఎన్నికైన కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వానికి నాయకత్వం వహించిన ఘనత ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్‌దే. 1957లో సంభవించింది. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం ఉందని భారత ప్రజలకు చూపింది కమ్యూనిస్టులే. దున్నేవానికే భూమి చెందాలని భూ సంస్కరణలు ప్రవేశపెట్టడం. ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలపెంపు ఉపాధి కల్పనకై కొత్తగా ప్రయివేటు పెట్టుబడుల ఆకర్షణ, ప్రయివేటు పాఠశాలలో సైతం ప్రభుత్వ ఉపాధ్యాయుల నియామకం మొదలైన చర్యలకు, ఆ ప్రభుత్వం శ్రీకారం చుట్టుంది. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు ఇవి ప్రత్యామ్నాయ విధానాలు. ఎక్కడ ఇవి ప్రజల్లో పాతుకు పోతాయేమోననే భయంతో 1959లో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇ.ఎం.ఎస్. ప్రభుత్వాన్ని అక్రమంగా రద్దుచేసి రాష్ట్రపతి పాలన విధించింది. ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేసి రాష్ట్రపతి పాలన విధించడం అంటే రాష్ట్రాల హక్కులను అంటే ఆ రాష్ట్ర ప్రజల ప్రజాస్వామిక హక్కులను సామూహికంగా కాలరాయడమే. 125 సార్లు కేంద్రం, వివిధ రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించింది అంటే ఆ విధంగా ప్రతిపక్షాల నోళ్లు నొక్కేయడంగానే భావించాలి. ఈ పరిస్థితుల్లో ఇప్పటి 18వ లోక్‌సభ ఎన్నికల పరిశీలించినట్లయితే బీజేపీ– ఎన్డీయే కూటమి గెలిచి ఓడినట్టుగా ఫీలవుతుంటే, కాంగ్రెస్ – ఇండియా కూటమి ఓడి గెలిచినట్టుగా సంబరపడిపోతున్నది. ప్రజానీకం కూడా ఈ మార్పును అర్థం చేసుకోగలుగుతున్నది. తమకు ఎదురేలేదనుకున్న బీజేపీ అందునా ప్రధాని మోడీ దుర్మార్గాలకు, దురాగతాలకు కచ్చితంగా ముకుతాడు వేసి అడ్డగించగలమని ఉత్సాహపడుతున్నది. 'ఈ ఎన్నికల్లో విపక్షాలు కొట్టిన చావుదెబ్బకు మోడీ సర్కార్ కనీసం నడవలేని స్థితికి చేరుకున్నదని' కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటున్నారు. భారత ఓటర్లు ప్రతిపక్షాలకు ఇచ్చిన ఆత్మస్థైర్యంగా దీనిని మనం చెప్పుకోవచ్చు.

## రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు..!



హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణలో రానున్న మూడు రోజుల్లో భారీ ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రకటించింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో శనివారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలు కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఆదివారం నాడు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# భారత్ ప్రపంచానికి ఇచ్చిన విలువైన కానుక యోగా..



**వేములవాడ, జూన్ 21 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరి సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారతదేశ ప్రాచీన వారసత్వం ఇచ్చిన విలువైన కానుక యోగా అని , యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం, ప్రశాంత జీవనంతో ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చు అని జిల్లా ఎస్పీ అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున బతుకమ్మ ఘాట్ వద్ద ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపైపాల్గొన్నారు పట్టుసాధించన్నారు.యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు.అధికారులు , సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట, గంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చునన్నారు. ఒత్తిడి, ఆదుర్దా వంటివి లేకుండా ప్రశాంత జీవనం సొంతం పాల్గొన్నారు అవుతుందన్నారు.యోగ శిక్షకులతో కలసి ఎస్పీ అధికారులు,సిబ్బంది యోగాసనాలు వేశారు.

# ఆస్థి పన్ను వసూలులో మెరుగుదల సాదించాలి



**–మున్సిపల్ కమీషనర్**

**జహీరాబాద్, జూన్ 21( మన వార్త ప్రతినిధి):**

జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలో ఆస్థి పన్నులు వసూలు చేయడంలో రెవిన్యూ సిబ్బంది మెరుగుదల సాధించాలని జహీరాబాద్ పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అదేశించారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో కమీషనర్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆస్థి పన్ను వసూలులో పురోగతి సాధించుటకు ప్రతి ఒక్కరూ శ్రద్ద చూపి పెండింగ్ లో ఉన్న పన్నులను అవసరమైతే ఒకటికి రెండు మార్లు తిరిగి విసుగు చెందక తమ సొంత పనిగా భావించి వసూలు చేయాలని కమిషనర్ పలు సూచనలు చేశారు.

# ఘనంగా బంగారు మైసమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం



**గజ్వేల్ జూన్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఊడలమర్రి బంగారు మైసమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఆలయంలో హెూమం,ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎంతో మహిమాన్విత ఆలయం ఊడల మర్రి మైసమ్మ దేవాలయం అని మా పూర్వీకుల నుండి వంశపారంపర్యంగా మైసమ్మ తల్లిని పూజించడం జరుగుతుందని, పురాతన మైసమ్మ దేవాలయాన్ని గత సంవత్సరం పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందని ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో తలకొక్కుల లక్ష్మణ్, దుర్గా ప్రసాద్, మధు సూధన్,,ప్రముఖ న్యాయవాది %ు% రాజు, కాముని మురళి, దుర్గా ప్రసాద్ కుటుంబ సభ్యులు ,పద్మశాలి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పరిశీలించిన అదనపు కలెక్టర్..



**వేములవాడ, జూన్ 21 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన మరమ్మత్తు పనులను అదనపు కలెక్టర్ పూజారి గౌతమి పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట మండలం పదిర మండల పరిషత్ పాఠశాల, అల్మాస్పూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన వివిధ మరమ్మత్తు పనులు తుది దశకు చేరగా, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి శుక్రవారం పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఇక్కడ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు..



**జమ్మికుంట, జూన్ 21( మన వార్త ప్రతినిధి):**

యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత తోపాటు సంపూర్ణ ఆరోగ్యం దొరుకుతుందని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం తెలిపారు. ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం, పీడీ ప్రేమలత ఆధ్వర్యంలో విద్యార్థులు యోగా ఆసనాలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సదానందం మాట్లాడుతూ దేశంలో గత వేల సంవత్సరాల నుండి ప్రతి వారూ శారీరకంగా శ్రమించి వంద సంవత్సరాలు జీవించి ఎవరిపనులు వారు చేసుకునేవారని తెలిపారు.ఆధునికత సంతరించుకున్న ప్రస్తుత కాలంలో శారీరక శ్రమ తగ్గించి అనారోగ్యాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు. ప్రధాన మంత్రి మోదీ చొరవతో ప్రపంచ వ్యాప్తంగా యోగ ప్రాచుర్యం పొంది జూన్ 21 న ప్రపంచ యోగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని చెప్పారు.తనువు, మనస్సు, ఆత్మ, ఏకం చేసే సాధనమే యోగా అని చెప్పారు. ప్రతీ ఒక్కరూ ప్రతిరోజూ యోగ చేయాలని తెలిపారు. యోగ చేయడం వలన మానసిక ప్రశాంతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సదానందం,సంతోష్,స్వామి, శైలజా, ఏసుమని,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**గజ్వేల్ జూన్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని సూర్య నమస్కారాల బృందం, యోగా బృందం, ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ డే వేడుకల్లో పాల్గొన్న వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్,వాసవి క్లబ్ సభ్యులు అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ యోగా తో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ప్రతి ఒక్కరూ యోగ ఆసనాలు ప్రాణాయామం చేయడం ఉత్తమం అని, సర్వరోగ నివారిణి యోగ అని అన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్, ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్,వాసవి యూత్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్,ప్రధాన కార్యదర్శి కొమరవెళ్ళి సంపత్,కోశాధికారి కాపర్తి సంతోష్,ఉమేష్,నర్సింలు,రమేష్, అశోక్,సత్యనారాయణ, గందే రాజులు, బాలచంద్రం,బిక్షపతి,సుదర్శన్ చారి,శ్రీకాంత్,కనకయ్య,రవి తదితరులు పాల్గొన్నారు

# స్వామి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో యోగా సాధన



**చందుర్తి మండల్, జూన్ 21 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**

అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని చంధుర్తి మండలం మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన విద్యార్థిని, విద్యార్థుల చేత యోగ గురువు లింగంపెల్లి మధు సూచనలతో సాధన చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. యోగా మానసిక ఒత్తిళ్లను దూరం చేస్తుందని,మన వారసత్వ సంపద అయినటువంటి భారతీయ యోగాను నేడు ప్రపంచదేశాలు ఆచరిస్తున్న వేళ ప్రతిఒక్క భారతీయునికి గర్వకారణమైన, మానసిక ఒత్తిడిని జయించడానికి,ముఖ్యంగా విద్యార్థులు చదువులో ఏకాగ్రతను పెంచడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఏఎన్ఎం పద్మ, ఆశావర్కర్లు, భాగ్యలక్ష్మి, ఏస్తెర,కవిత, మహిళా సంఘం సభ్యులు వివో మంజుల,గంగ,రజితమరియు స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు మధుసూధన్, సుధాకర్,రాజు,ముకేష్,సతీష్, వంశీ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం




**– మున్సిపల్ చైర్మన్ రాజమౌళి**

**గజ్వేల్ జూన్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు యోగా ఆసనాలు వేశారు యోగా విశిష్టత గురించి అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి హాజరై వారు మాట్లాడుతూ యోగా తో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, ప్రతి ఒక్కరూ యోగా ఆసనాలు ప్రాణాయామం చేయడం ద్వారా ఎన్నో ప్రయోజనాలున్నాయని, విద్యార్థి దశ నుండే యోగా ఆసనాలు వేయడం అలవర్చుకోవాలని యోగ ద్వారా ఆరోగ్యం తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. అలాగే అంకిత మరియు వైష్ణవి లు యోగ ఆసనాలు ప్రత్యేకంగా చేసి అందరి మన్ననలు పొందారు ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ దేవరాజు , అధ్యాపకులు, ఉపాధ్యయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# 1152 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం



**–మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**వేములవాడ, జూన్ 21 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1152 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదానం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కూతురి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జటోత్ జ్యోత్స్న శ్రీదాస్ దంపతులు, కుమారుని జన్మదినోత్సవాన్ని పురస్కరించికుని సిరిసిల్ల వాస్తవ్యులు సింగరవేని పద్మ సత్యనారాయణ యాదవ్ దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, తోట రాజు, పసూల శ్రీనివాస్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..



**వేములవాడ, జూన్ 21 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో ప్రగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారుశుక్రవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో రహదారులు, భవనాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి, పెండింగ్ లో ఉన్న పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో ప్రగతిలో ఉన్న పలు వంతెనలు, రహదారుల నిర్మాణాల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. వర్షాకాలం నేపథ్యంలో వరదల వల్ల రాకపోకలకు అంతరాయం కలగకుండా క్షేత్ర స్థాయిలో ఎక్కడైనా మరమ్మతులు అవసరం ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. ఇంకా ఎక్కడైనా వంతెనలు, రహదారులు నిర్మించాల్సి ఉంటే, వాటి మంజూరు కోసం సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని సూచించారు. సమీక్షలో ఆర్%డ%బి ఈఈ శ్యామ్ సుందర్, డీఈ శాంతయ్య, ఏఈ లు కిరణ్, సతీశ్, నరేందర్ లు పాల్గొన్నారు.

# సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం



**వేములవాడ జూన్ 21(మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)**

శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వేములవాడలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు మరియు ఆచార్యులు మాతాజీలు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం మొదలైన యోగ ప్రక్రియలను సాధన చేసారు.కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వ్యాపారస్తులు కొమురవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతు యోగాను మన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని, వ్యక్తి మానసిక,శారీరక సంపూర్ణ ఆరోగ్యంకి యోగా ఎంతగానో దోహదపడుతుందని అందుకే ప్రతిరోజు యోగ సాధన చేయాలని తెలుపుతూ నరేంద్ర మోడీ ప్రధాని అయిన తరువాత వారి ద్వారా ప్రపంచ దేశాలకు యోగా పరిచయం అయిందని, ఐక్యరాజ్యసమితిలో ప్రధాని మోడీ యోగా విశిష్టత గురించి వివరించగా, యోగా ఆవశ్యకతని గుర్తిస్తూ ఐక్యరాజ్యసమితి జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని,శిశు మందిర్ లో చదువుకోవడం మీకు ఒక గొప్ప వరం అని ఎందుకంటే ఇక్కడ మీరు నేర్చుకున్న విలువలు, ఆచారాలు, సంస్కృతుల విలువ మీకు భవిష్యత్తులో అర్థం అవుతుందని, క్రమశిక్షణతో విద్యనభ్యసించి మీ అమ్మ నాన్న లకు పాఠశాల కి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల హితైషులు మంచాల కైలాసం, కార్యదర్శులు శ్రీ గర్శకుర్తి వెంకటేశ్వర్లు మరియు మోటూరి మధు మరియు పాఠశాల ఆచార్యులు మాతాజీలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ఫారుక్ జానీ నియామకం

**గజ్వేల్ జూన్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా ఫారుక్ జానీ నియామకం అయ్యారు,శుక్రవారం హైదారాబద్ లో మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న ఫారుక్ జానీ మాట్లాడుతూ, నా మీద నమ్మకంతో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా అవకాశం కల్పించిన, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి,కాంగ్రెస్ నాయకులకు శ్రేయోభిలాషులకు మిత్రులకు ధన్యవాదాలు తెలిపి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు



## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగా దినోత్సవం



**గంభీరావుపేట జూన్ 21 మన వార్తా ప్రతినిధి**
అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో %చీూా% అధికారి పాక ధర్మపురి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇటు యోగ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతదేశంలో పుట్టి ప్రపంచంలో నలుమూలలో విస్తరించి అంతర్జాతీయ యోగా దినోత్సవం గా అవతరించిన యోగా ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ప్రతిరోజు యోగాసనాలు చేసినట్లయితే మానసికంగాను, శారీరకంగాను, ఆధ్యాత్మికంగాను ఉత్తేజితంగా మారి ఆరోగ్యవంతమైన సమాజం రూపొంది తద్వారా దేశ ప్రగతికి తోడ్పాటు అందిస్తున్నదని వివరించారు ఇవాళ ప్రపంచంలోని అనేక దేశాలు యోగాసనాలను తమ నిత్య జీవితంలో అలవాటుగా మార్చుకున్నారని తెలియజేశారు. కళాశాలకు చెందిన భౌతిక శాస్త్ర అధ్యాపకులు శ్రీ ఆదిష్ణు గారు విద్యార్థులకు పలు రకాల యోగాసనాలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దాసు గారు, అధ్యాపకులు, డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ కె వి బిక్షమయ్య,వాణి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో యోగా దినోత్సవం



**శంకరపట్నం,జూన్ 21(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చిట్టా జ్యోతి మాట్లాడారు.. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, ప్రతిరోజు ఉదయం యోగా సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఆమె అన్నారు.ప్రతి ఒక్కరు యోగాసనాలు చేయడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ఉద్యోగులు పని ఒత్తిడికి గురయ్యేవారు యోగ సాధన ద్వారా మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. విద్యార్థి దశ నుండే యోగ ఆసనాలు వేయడం అలవర్చుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులు చదువులో ఏకాగ్రతను పెంచడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ టీ ఏ ని ప్రక్షాళన చేయాలి ..



**–బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్.**

**కరీంనగర్, జూన్ 21( మన వార్త ప్రతినిధి):**
బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నీట్ మరియు నెట్ నిర్వహించడం లో విఫలం అయిన అవినీతి అసమర్థ ఎన్ టి ఎ సంస్థని ప్రక్షాళన చేయాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేశారు. ఈ సందర్భగా భాగ్యనగర్ లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ మాట్లాడుతూ దేశంలో ప్రతిష్టాత్మక పరీక్షలైన నీట్ మరియు నెట్ పరీక్షలలో నెలకొన్న అవకతవకలపై సిబిఐచే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి నెట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు గుర్తించడానికి సిబిఐ విచారణకు ఆదేశించటాన్ని బీసీ సంక్షేమ సంఘం స్వాగతిస్తుందని అన్నారు. నీట్ మరియు నెట్ పరీక్షలు నిర్వహించడం లో విఫలం అయినటువంటి ఎన్ ఏ టీ సంస్థని పూర్తి ప్రక్షాళన చేసి బాధ్యులైనటువంటి అధికారులను వెంటనే తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడూరి కృష్ణ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**జహీరాబాద్, జూన్ 21(మన వార్త ప్రతినిధి):**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో యోగ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యోగ శిక్షకులు బరూర్ దత్తాత్రి, రాజగిరి రవికుమార్ లు పాఠశాల విద్యార్థులకు యోగ ఆసనాలు, యోగ యొక్క విశిష్టతను వివరించారు. జీవితంలో అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే యోగా ఒక్కటే మార్గమని, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. కార్యక్రమంలో యోగా శిక్షకులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం సన్మానించారు

## ముగిసిన సుజాతనగర్ పంచాయతీ రూముల వేలంపాట



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 21 (మన వార్త ప్రతినిధి పాలుగున)**
నాలుగు పంచాయతీ రూమ్ ల వేలంపాట,వేలం పాటలో అద్దెకు దక్కించుకున్న పోటీదారులు.ఒక సంవత్సరం అద్దె ముందస్తు చెల్లించాలని నిబంధన. సుజాతనగర్ మండలంలోని పంచాయతీ రోడ్ లో ఉన్న నాలుగు పంచాయితీ రూములను అద్దె కొరకు శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో ఎం పి ఓ ఎండి. ఖాజా మొయినుద్దీన్ ఖాన్ ఆధ్వర్యంలో ఈ వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలో నలుగురు వ్యక్తులు వేలంలో రూములను దక్కించుకున్నారు.వేలంలో పాట పాడి రూమును దక్కించుకున్న అనంతరం 12 నెలల ఒకేసారి చెల్లించాలని నిబంధన ఉన్నప్పటికీ పోటీపడి ఆ రూములను దక్కించుకోవడం గమనార్హం. మొదటి రూమ్ గాజుల నరేందర్ 13,050 రూపాయలకు, రెండవ రూమ్ గరుగుల పేరమ్మ 13,450 రూపాయలకు, మూడవ రూమ్ షేక్ సత్తార్మియా 13,450 రూపాయలకు, నాలుగవ రూమ్ గరుగుల సత్యనారాయణ 15,550 రూపాయలకు వేలం పాట పాడి రూములను అద్దె కు దక్కించుకున్నారు . వీరంతా సంవత్సరం అద్దె ఒకేసారి చెల్లించి తమ వ్యాపారాల కోసం ఆ రూములను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నరేంద్ర ప్రసాద్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి



**శంకరపట్నం,జూన్ 21(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండల కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ మండలాధ్యక్షుడు తాటికొండ సదానంద చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. విశ్వకర్మ మండల అధ్యక్షుడు తాటికొండ సదానందం మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా, రాజకీయంగా,వెనుకబడిన విశ్వబ్రాహ్మణ బిడ్డలను అన్ని రకాలుగా ఆదుకోవాలని నిరుద్యోగ యువతకు వెంటనే ఉద్యోగాలు ఇప్పించాలని,50ఏండ్లు నిండిన ప్రతి విశ్వకర్మ బిడ్డకు పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నర్సింగోజు కృష్ణ చారి,సీనియర్ జర్నలిస్ట్ జక్కోజు రమేష్ చారి,ప్రచార కార్యదర్శి కస్తూరి రమేష్ చారి, నర్సింగోజు సంతోష్ చారి,కృష్ణాచారి,మంతెన శ్రీనివాస్,సమ్మయ్య,రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్



**గంభీరావుపేట జూన్ 21 మన వార్తా ప్రతినిధి**
గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ సముద్ర లింగాపూర్ గ్రామానికి చెందిన మల్లారపు సదాశివరెడ్డి మరియు మల్లారం మధుసూదన్ రెడ్డి యొక్క కుమారుడు గత మూడు నెలల క్రితం చనిపోయిన విషయం తెలుసుకొని వారి యొక్క ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించి, ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజారాం, సదాశివరెడ్డి తో పటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో న్యాల్కల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్



**–70 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఎసిబి అధికారులు**

**జహీరాబాద్, జూన్ 21(మన వార్త ప్రతినిధి):**
ఓ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రైతు వద్ద లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు వల పన్ని పట్టుకున్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల్ తహసిల్దార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా దుర్గయ్య విధులు నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని గణేష్ పూర్ గ్రామానికి చెందిన భూ బాధితుడు మల్లప్ప పాటిల్ కు నిమ్జ్ భూ సేకరణలో భాగంగా తన పేరున వచ్చిన డెబ్బై వేయిల రూపాయల చెక్కును బాధిత రైతు ఖాతాలో జమ చేయడానికి రెవెన్యూ అధికారి లంచం అడిగినట్లు తెలిసింది. అందులో భాగంగా మల్లప్ప అనే రైతు నుండి రెవెన్యూ ఇన్స్పెక్టర్ దుర్గయ్య గంగ్వార్ కూడలి వద్ద నేరుగా రూపాయలు డెబ్బై (70) వేయిలు లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి, నిందితున్ని అదుపులోకి తీసుకున్నామని, పూర్తి వివరాలు విచారణ అనంతరం వివరిస్తామని ఎసిబి అధికారులు తెలిపారు.

## జీవన్ సేవ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**చందుర్తి మండల్ జూన్ (21 మన వార్త ప్రతినిధి ముఖేష్)**
చందుర్తి మండల కేంద్రంలో జీవన్ సేవ వెల్నెస్ గ్రూప్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు వైద్య శిబిరంలో 200 మంది కి సేవలందించారు ఈ సందర్భంగా సంస్థ సి ఓ డాక్టర్ నాగనాథ్ ,డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఏ వ్యాధి అయినా ప్రాథమిక దశలో ఉన్నప్పుడే సరైన వైద్యం పొందాలని తద్వారా దాని నుండి తక్కువగా ఉపశమనం పొందుతారని అన్నారు ఈ సందర్భంగా దీర్ఘ కాలిక వ్యాధులైన షుగర్, బీపీ ,లివర్ సమస్యలు, పక్షవాతం వంటివ్యాధులకు సుజోక్ థెరఫీ మసాజ్ థెరపీ, ఆక్యుపెంచర్ నేచురోపతి విధానంతో వైద్యం చేసి మందులు అందించారు వీరి వెంట జీవనసేవ వెల్నెస్ గ్రూప్ టీం సభ్యులు జాన్, అనిల్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## శాంతి భద్రత పరిరక్షణ కోసమే ఆకస్మిక తనిఖీలు



**–సీఐ శశిధర్ రెడ్డి**

**మంచిర్యాల్ జూన్ 21 ( మన వార్త ప్రతిని )**
మందమర్రి సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా శుక్రవారం పలు పరిశ్రమలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆ పరిశ్రమంలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులను ఉద్దేశించి పైన మాట్లాడారు మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు స్థానిక ఎస్సై రాజశేఖర్ తో కలిసి పరిశ్రమలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మందమర్రి సర్కిల్ పరిధిలో గల పరిశ్రమలలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చి పని చేసే కార్మికుల యొక్క పూర్తి సమాచారం యాజమాన్యాల దగ్గర ఉండాలని, ఆయా రాష్ట్రాలలో వారి మీద ఏమైనా నేర చరిత్ర ఉన్నదా? అని సమాచారం తెలుసుకోవాలనీ ,ఇక్కడ పనిచేయడానికి వచ్చే, పోయే కార్మికుల యొక్క పూర్తి సమాచారం ను స్థానిక పోలీస్ స్టేషన్లో ఇవ్వాల్సిందిగా తెలిపారు. కార్మికులకు సరియైన వసతులు కల్పించి , వారి బాగోగులు చూసుకోవాలని యాజమాన్యాలకు చెప్పారు. అదేవిధంగా పరిశ్రమలలో అన్ని ప్రదేశాలు కనబడేటట్లు సీసీ కెమెరాలు అమర్చుకోవాల్సిందిగా సూచించారు. కార్మికులు ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమంగా జీవించాలని తెలిపారు. వారి పని ప్రదేశాలలో నివాస స్థలాలు వారికి కల్పించిన వసతులను కార్మికులను అడిగి కాంట్రాక్టర్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై రాజశేఖర్, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ దుర్గమ్మ బోనాల పండుగ



**వేములవాడ, జూన్ 21 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
మున్సిపల్ పాలకవర్గం తరపున పాలకవర్గ సభ్యులు మరియు కమిషనర్ తో కలిసి పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు , ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మాట్లాడుతూ ముందుగా ముదిరాజ్ కుల బాంధవులందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు,ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆనవాయితీలో భాగంగా పెద్దమ్మ దుర్గమ్మ అమ్మవార్లకు మున్సిపల్ పాలకవర్గం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందని వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంట సమృద్ధిగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో క్షేమంగా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవార్లకు బోనాలు తీసే సాంప్రదాయం ఆనాటి కాలం నుండి వస్తుందని ఈ సందర్భంగా ఆ అమ్మవార్ల దీవెనలు ఆశీస్సులు మనందరిపై ఉండి చేసే పనులలో విజయాలు కలగాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ అమ్మవార్లను వేడుకోవడం జరిగింది,ఈ సందర్భంగా ప్రజలందరూ బోనాల పండుగను సంతోషంగా జరుపుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్ ,వైస్ చైర్మన్ బింగి మహేష్ ,స్థానిక కౌన్సిలర్ మారం కుమార్ , కౌన్సిలర్లు,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు,మరియు,కార్యవర్గ సభ్యులు,నాయకులు,ముదిరాజ్ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.



## దహన సంస్కారాలకు 10వేల ఆర్థిక సాయం అందజేత



**–మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**చందుర్తి మండల్, జూన్ 21 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**

నిరుపేదకుటుంబానికి చెందిన సుకినికంఠ చంద్రమోహన్ ముంబాయిలో కూలీపని చేసుకుంటు జీవనం సాగిస్తున్న క్రమంలో కడుపులో నొప్పి రావడంతో హాస్పిటల్ వెళ్లి చికిత్స జరుగుతుండగానే హఠాత్తుగా నిన్నరాత్రి మరణించడంతో అక్కడివారు తలాకొన్ని డబ్బులు పొగుచేసి 30వేల రూపాయలు జమచేసి అంబులెన్సులో స్వగ్రామమైన రుద్రంగికి పంపించారని, ఈరోజు అంత్యక్రియలు జరుగను న్నాయని, అంత్యక్రియలకు కూడా డబ్బులులేని నిరుపేద కుటుంబం అని ట్రస్టు ద్వారా మీకు తోచిన ఆర్థికసాయం అందించండి అని కోరడంతో ట్రస్టు మరియూ ఇతరగ్రూపులలో పోస్టు చేయగా దాతలు స్పందించి 8289/- రూపాయలు అందించడంతో ట్రస్టు ద్వారా మరికొంత కలిపి మృతుని భార్య లతకు 10వేల రూపాయల నగదు అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, నంది సాయికుమార్ మరియూ రుద్రంగి పట్టణానికి చెందిన పుట్టపాక జనార్ధన్, దాసు, నాగి ప్రవీణ్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య గిరీంద్ర స్వామి ఆలయంలో బండి సంజయ్ ప్రత్యేక పూజలు



**శంకరపట్నం,జూన్ 21(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని శ్రీ మత్సగిరీంద్ర స్వామి ఆలయాన్ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ బిజెపి నాయకులతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అర్చకులు బండి సంజయ్ పేరున ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, బిజెపి మండల అధ్యక్షుడు, కేశవపట్నం ఎంపీటీసీ2 ఏనుగుల అనిల్, మండల ప్రధాన కార్యదర్శి దసారపు నరేందర్,పల్లె శివారెడ్డి, రాసమల్ల శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు,మండల నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గా లయన్ గోలి సంతోష్ గుప్త ఎన్నిక



**గజ్వేల్ జూన్ (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

2024 – 2025 లయన్ స్టిక్ ఇయర్ సిద్దిపేట జిల్లా రీజియన్ చైర్మన్ గా కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా శుక్రవారం గజ్వేల్ లో గోలి సంతోష్ గుప్త మాట్లాడుతూ ఇటీవల హైదారాబాద్ లో నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆత్మీయ సమ్మేళనం లో నా మీద నమ్మకం తో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గా పదవి రావడానికి సహకరించిన లయన్స్ క్లబ్ 320D డిస్ట్రిక్ట్ గవర్నర్ నగేష్ పంపాటి లయన్స్ క్లబ్ ఫస్ట్ గవర్నర్ అమర్నాథ్ ,పెద్దలు లయన్ రామ్ ఫనిధర్ రావు ,లయన్ ఉప్పల మెట్టయ్య ,లయన్ పరమేశ్వర చారి , లయన్ రాధాకృష్ణ ,లయన్స్ మిత్రులకు అందరికి ధన్యవాదాలు తెలిపారు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సేవలో నా వంతు సేవ చేస్తా అని, గజ్వేల్ లో లయన్స్ భవన్ కోసం కృషి చేస్తానని, జూలై రెండవ వారం లో ప్రజ్ఞాపూర్ లోని భువనగిరి వెల్లె చౌరస్తాలో బస్సు ప్రయాణికుల కోసం నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభిస్తున్నామని , సేవకు ప్రతి రూపం లయన్స్ క్లబ్ అని అన్నారు

## ఎస్సీ మోర్చా కన్వీనర్ పద్మిని ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం...



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 21 (మన వార్త ప్రతినిధి: అంతోని)**

అల్వాల్ సర్కిల్లోని మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధిలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.యోగ ఆసనాలు, యోగ యొక్క విశిష్టతను వివరించారు.మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ.యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి టీ షర్టులను స్పాన్సర్ చేసిన రాష్ట్ర ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని అందజేశారు. మాజీ బి హెచ్ పి అధ్యక్షుడు సతీష్ అగర్వాల్. బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్. అడ్వాన్స్ యోగ ఇన్స్ట్రక్టర్ దుర్గ గిరిమెల్ల

## పిఎసిఎస్ నూతన భవనాన్ని ప్రారంభించిన బండి సంజయ్



**శంకరపట్నం,జూన్ 21(మన వార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ శుక్రవారం ప్రారంభించారు. నూతన హంగులతో సకల సదుపాయాలతో నిర్మాణం చేపట్టినట్లు చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి తెలిపారు.కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా శుక్రవారం మండలానికి రావడంతో కార్యకర్తలు భారీ ఎత్తున స్వాగతం పలికారు. బిజెపి కార్యకర్తలు,యువకులు శాలువాలు కప్పడానికి బొకేలు ఇవ్వడానికి పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,జడ్పిటిసి లింగంపలి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, టీపీసీసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కూలిన ఆర్టీసి బస్టాండ్ ప్రహరీ గోడ,వాహనాలు ధ్వంసం..



**శంకరపట్నం,జూన్ 21(మన వార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**

శంకరపట్నం మండలంలోని కేశవపట్నం బస్టాండ్ కు చెందిన ప్రహరీ గోడ శుక్రవారం కూలింది.బస్టాండ్ పక్కన ఓవ్యక్తి నూతన ఇంటి నిర్మాణం చేపడుతున్న క్రమంలో ఎక్కువ ఎత్తు మట్టిని పోసాడు. ఇటీవల కురిసిన వర్షానికి ప్రహరీ గోడ శుక్రవారం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ క్రమంలో పార్కింగ్ స్టాండులో పెట్టిన ఆరు ద్విచక్ర వాహనాలు ధ్వంసం అయ్యాయి. వాహనాలతో పాటు పార్కింగ్ కోసం వేసిన షెడ్డు ధ్వంసం అయింది. సమాచారం అందుకున్న ఆర్టీసీ అధికారులు పరిశీలించారు.

## బొగ్గు గనుల వేలం పాటలకు వ్యతిరేకంగా బగ్గు మన్న సింగరేణి కార్మికులు

**మంచిర్యాల జూన్ 21 (మన వార్త ప్రతినిధి )**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వేలం పాటలకు వ్యతిరేకంగా సింగరేణిలో కార్మికులు బగ్గుమన్నారు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు బుధవారం బెల్లంపల్లి రీజియన్ లోని మందమర్రి శ్రీరాంపూర్ లో ఆందోళనలు ఉద్ధుతమయ్యాయి. దీనితో ల కార్మిక సంఘాల జేఏసీల ఆధ్వర్యంలో సైతం గనుల డిపార్ట్మెంట్ల వద్ద ధర్నాలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మల సైతం దగ్ధం చేశారు. ఆందోళనలతో బొగ్గు బావులు




నినాదాలతో దద్దరిల్లాయి. ఈ సందర్భంగా ఆయా గనుల డిపార్ట్మెంట్ ల వద్ద కార్మిక సంఘాల జేఏసీ నాయకులు రియాజ్ అహ్మద్ టి శ్రీనివాస్ సలేంద్ర సత్యనారాయణ సుదర్శన్ ఎస్ వెంకలస్వామిరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిప్పులు చగిలారు పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసమే వేలం వేస్తున్నారని ధ్వజమెత్తారు. సింగరేణిలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గుజరాత్ వాళ్లు కావడంతో గుజరాత్ కె నిబంధనలకు విరుద్ధంగా అన్ని అప్పగిస్తున్నారని వారు పెంచారు గతంలో మినరల్ డెవలప్మెంట్డిపార్ట్మెంటు కార్పొరేషన్ కేటాయించారని మిగతా రాష్ట్రాలకు మాత్రం పరిశ్రమలను ఎందుకు కేటాయించడం లేదని మండిపడ్డారు. గుజరాత్ కు ఒక న్యాయం ఇతర రాష్ట్రాలకు మరొక న్యాయమని ప్రశ్నించారు.అనంతరం బొగ్గు బావుల వేలం పాటలను వ్యతిరేకిస్తూ వాటిని వెంటనే రద్దు చేయాలని కోరుతూ గనుల డిపార్ట్మెంటుల అధికారులకు కార్మిక జేఏసీ నాయకులు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్మిక జేఏసీ నాయకుడు బి సుదర్శన్ టి శ్రీనివాస్ కృష్ణ జాఫర్ వెల్లి సుదర్శన్ జై శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి గాండ్ల సంపత్ శ్రీకాంత్ కంది శ్రీనివాసు సోమిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎంపీ. ఈటెల రాజేందర్..



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 21 మన వార్త ప్రతినిధి: అంతోని**

తెలంగాణ జాతి గర్వించదగ్గ బిడ్డ ప్రొఫెసర్ జయశంకర్ అని,తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించిన వ్యక్తితెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. మల్కాజ్గిరి ఎంపీ.ఈటల రాజేందర్ ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆల్వాల్ లో మీ సేవ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈటల రాజేందర్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జయశంకర్ సార్ 13వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ యావత్ ప్రజానీకం ఘనంగా నిర్వహిస్తుంది.మూడు తరాల ఉద్యమానికి సజీవ సాక్షి ప్రొఫెసర్ జయశంకర్ సార్.1952 లో ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమంలోపాల్గొన్నారు1969 లో ఎగిసిపడ్డ తెలంగాణ ఉద్యమానికి సజీవ సాక్షి.తెలంగాణ మలిదశ ఉద్యమంలో కేసీఆర్ కి సలహాలు సూచనలు అందించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలకుతెలియచెప్పడంలో వారు పోషించిన పాత్ర అనిర్వచనీయం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే జీవించి మరణించి సాధన కోసం అమరులైన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్. ఆయన వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పిస్తున్నాము. వారి ఆశయ సాధన కోసం తెలంగాణ ప్రజలంతా పునరంకితం కావాలని ప్రతి తెలంగాణ బిడ్డకు వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను.ఈ కార్యక్రమాన్ని జేఏసీ సురేందర్‌రెడ్డి జిల్లా కార్యదర్శి చింతల మాణిక్యరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.మాజీ కౌన్సెలర్. కృష్ణారెడ్డి, అజయ్ రెడ్డి, శేఖర్, ఉదయ్, మైపాల్ రెడ్డి, దినకర్, రాజి రెడ్డి, చౌహాన్, అనిల్ తదితరులుపాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వాక్యాలు సరికావు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల్ జూన్ 21 ( మన వార్త ప్రతినిధి )**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి బొగ్గు బావులను వేలంపాట వేస్తారని వ్యాఖ్యానించడం సరికాదని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తులకు బొగ్గు బావలను అప్పగించాలని ఉద్దేశంతోనే వేలంపాటలకు కేంద్రం శ్రీకారం చుట్టిందని విమర్శించారు. తెలంగాణకు చెందిన బొగ్గు గనుల మంత్రి తెలంగాణ లోని అతిపెద్ద సంస్థ అయినా సింగరేణికి చేయూత ఇవ్వాల్సి ఉండగా దీనిని ఏమి పట్టించుకోకుండా వేలంపాటల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు చావు తప్పి కన్ను లొట్టపోయిన చందంగా కూటమితో అధికారంలోకి వచ్చిన బిజెపి వివరిస్తే ఎవరు చూస్తూ ఊరుకోరన్నారు. ఇండియా కూటమి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని తెలిపారు తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలన్నారు. వేలం పాటలు వేస్తే పెట్టుబడుదారులకే ప్రయోజనమని ఉద్యోగులు ఎవరు ఉండరని తెలిపారు సింగరేణిలో సైతం ఉద్యోగుల ఉద్యోగ భద్రత దెబ్బతీయ విధంగా కేంద్రం వివరిస్తుందని తెలిపారు తాము సింగరేణి ఉద్యోగుల సంక్షేమతో పాటు సమస్త అభివృద్ధి కోసం ఎలాంటి చర్యల కైనా వెనుకడ బోవాని పేర్కొన్నారు. అంతేకాకుండా తెలంగాణలోని బొగ్గు బ్లాక్లను సింగరేణి సంస్థకే కేటాయించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. సింగరేణి కార్మికులు ఉద్యమాలు చేపడితే కేంద్రం తట్టుకోలేదని కూడా హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూలు ఘటన సభ్యసమాజం సిగ్గుపడే చర్య..



**–తప్పు చేయాలని భావన వస్తేనే గజగజ వణికేలా చేయండి.**
**–యుద్ధ ప్రాతిపదికన 6 గ్యారంటీలను అమలు చేయండి.**
**–ఇల్లందకుంట ఆలయాన్ని అభివృద్ధి చేస్తా**
**–కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు.**

**జమ్మికుంట, జూన్ 21( మన వార్త ప్రతినిధి):**

కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా హుజురాబాద్ కు వచ్చిన సందర్భంగా బిజెపి శ్రేణులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాగతం పలికి గజ మాలతో సత్కరించారు. తదనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.జమ్మికుంట లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఇల్లందకుంటలో అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలుకుతూ వేద మంత్రొచ్చా నల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు.



అనంతరం మీడియాతో మాట్లాడారు.నాగర్ కర్నూలు జిల్లాలో నిరుపేద చెంచు మహిళపై జరిగిన దారుణం సభ్యసమాజం సిగ్గు పడుతోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. మహిళపై దారుణానికి ఒడిగట్టిన నీచులను కఠినాతి కఠినంగా వ్యవహరించాలని, తప్పు చేయాలనుకునే క్రిమినల్స్ గజగజ వణికేలా ఉక్కుపాదం మెపాలని కోరారు. రాష్ట్ర కేబినెట్ సమావేశంలో అనవసర అంశాలను పక్కనపెట్టి ఎన్నికల హామీల అమలుపై చర్చించాలని సూచించారు. యుద్ద ప్రాతిపదికన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇల్లందకుంట దేవాలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్, గూడ అంజన్న వర్ధంతి సందర్భంగా ఇరువురికి నివాళి అర్పిస్తూ వారి సేవలను స్మరించుకున్నారు.కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించారు. ముఖ్యంగా హుజూరాబాద్ లో కార్యకర్తలు కష్టపడి పనిచేసి భారీ మెజారిటీ అందించారు. నియోజకవర్గ కార్యకర్తలందరికీ రెండు చేతులు జోడించి నమస్కరిస్తున్నా.భారీ మెజారిటీతో గెలిపించాక కేంద్ర నాయకత్వం గుర్తించి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు అప్పగించడం అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. కార్యకర్తల కష్టానికి వచ్చిన గుర్తింపు ఇది. ప్రజల ఆశీర్వాదంతో వచ్చిన పదవి ఇది కార్యకర్తల కృషితో ప్రజలు పెట్టిన బిక్షా అని అన్నారు.కేంద్రం అప్పగించిన బాధ్యతలను తూ.చ తప్పకుండా నిర్వహిస్తా. ప్రజల నమ్మకాన్ని కోల్పోకుండా పనిచేస్తా అని చెప్పారు.ఇల్లందకుంట దేవాలయ అభివృద్ధికి పూర్తిస్థాయిలో క్రుషి చేస్తా. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి,ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,జడ్పీటిసి శ్రీరామ్ శ్యామ్,పట్టణ అధ్యక్షుడు మల్లేష్,మండల అధ్యక్షుడు సంపత్ రావు, ఆకుల రాజేందర్,రవి,రవీందర్,మధు,రాజు, నిరూపారాణి,స్వరూప నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.